క్లుప్తంగా

అంకితభావంతో పనిచేయాలి



కొత్తకోట: పోలీసు ఉద్యోగాలు సాధించిన యువత అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందాలని సామాజిక కార్యకర్త ఎస్‌ఆర్ ప్రేమయ్య సూచించారు. పట్టణంలోని అంబేడ్కర్ కాలనీకి చెందిన శాంతిప్రియ, అవినాష్ సివిల్, హరీష్ ఫైర్ కానిస్టేబుల్స్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జేఎస్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వారికి అంబేడ్కర్ చిత్రపటాలను అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి జీవితంలో ఉన్నతంగా రాణించాలని సూచించారు. కార్యక్రమంలో రాజు, అమృతరాజు, దయానంద, మహిమరాజు, సతీష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై దాడులను అరికట్టాలి

చిన్నంబావి: దళిత, గిరిజన మహిళలపై దాడులను అరికట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు. మహిళలపై దాడులను నిరసిస్తూ ఆదివారం మండలంలోని దగడపల్లి, రత్నగిరికాలనీలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక మహిళలపై దాడులు పెరిగాయన్నారు. కార్మిక, కర్షకుల హక్కులను హరిస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తోందని విమర్శించారు. గ్రామాల్లో సంతకాలు సేకరించి, రాష్ట్రపతికి అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఈశ్వరయ్య, అల్లెన్న, శంకరయ్య, ఓగులయ్య, బొక్కలయ్య, సుశీలమ్మ, వెంకటస్వామి పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



పెబ్బేరు రూరల్: వనపర్తి మండలం పెద్దగూడెంతండాకు చెందిన 30మంది యువకులు ఆదివారం బీజేపీలో చేరారు. వారికి బీజేపీ యువమోర్చా జిల్లా అధ్యక్షుడు అనుజ్ఞారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం తండాలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఓంప్రకాష్‌చారి, హనుమంతునాయక్, గోవిందనాయక్, రెడ్యానాయక్, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

'108'లో ప్రసవం : తల్లీబిడ్డ క్షేమం



పాన్‌గల్: మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన గర్భిణి రేవతికి ఆదివారం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కి సమాచారం ఇచ్చారు. గ్రామం నుంచి ఆమెను 108లో ఆస్పత్రికి తరలిస్తుండగా, జిల్లా కేంద్రం సమీపంలోని విద్యుత్ కార్యాలయం వద్ద బిడ్డకు జన్మనిచ్చినట్లు అంబులెన్స్ ఈఎంటీ శశి, పైలెట్ రాముడు తెలిపారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

మట్టి టిప్పర్ పట్టివేత

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలం వెంకటాపురం గువ్వలగుట్ట నుంచి మట్టిని అక్రమంగా తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నట్లు తహసీల్దార్ మురళి తెలిపారు. పట్టుబడిన టిప్పర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ నిర్వహించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పట్టుతప్పితే.. ప్రమాదమే



అమరచింత: వ్యవసాయ పనులకు కూలీలను తరలించే వాహనదారులు రోడ్డు నిబంధనలను పట్టించుకోవడంలేదు. ట్రాలీ వాహనాల్లో కూలీలను తరలిస్తూ ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కొందరు పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదకరంగా కూలీలను తరలిస్తున్న వాహనదారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

అమ్మా.. కరుణించు

పెద్దకొత్తపల్లి: మండలంలోని నాయనోనిపల్లి మైసమ్మ దేవతను ఆదివారం భక్తులు పలు ప్రాంతాల నుంచి తరలివచ్చి దర్శించుకున్నారు. అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. యాసంగి వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో భక్తుల రద్దీ తగ్గిందని ఎండోమెంట్ అధికారి రంగారావు తెలిపారు.


కొత్తకోట అంబా భవాని ఆలయంలో..


ఆత్మకూర్‌లో..


వనపర్తి విజయనగర్ కాలనీలో..


కొత్తకోట వాసవీమాత ఆలయంలో..


కానాయపల్లి కోటిలింగేశ్వరస్వామి ఆలయంలో..


మదనాపురం ఆంజనేయస్వామి ఆలయంలో..


అమరచింత కాళికామాత ఆలయంలో..

జగన్మాతా.. పాహిమాం

- భక్తిశ్రద్ధలతో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు
- వివిధ రూపాల్లో దర్శనమిచ్చిన అమ్మవారు

ఆత్మకూర్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని నీలకంఠేశ్వరస్వామి, వాసవీ కన్యకాపరమేశ్వరి, బాలబ్రహ్మేశ్వరస్వామి, కోట్లాంజనేయస్వామి, అష్టలక్ష్మి ఆలయాలతో పాటు వాల్మీకినగర్‌లో అమ్మవారు బాలత్రిపుర సుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీపీ బంగారు శ్రీను, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణమూర్తి, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, శాంతాచారి, చైతన్య, వినయ్, డీకే రవి, విష్ణుచారి, జిన్నారం శ్రీను, ఆర్యవైశ్య సంఘం నాయకులు రమేష్‌శెట్టి, గోపి, యాదగిరి, కృష్ణయ్యశెట్టి, దోమ శ్రీను, బాలకృష్ణ, కిరణ్‌కుమార్, రామకృష్ణ, నీలేష్, వెంకటస్వామి, సత్యం, పరమేష్. ఉదయ్, కల్వరాజు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లి దత్త కోటిలింగేశ్వరస్వామి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అమ్మవారు బాలత్రిపుర సుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు కుంకుమార్చన నిర్వహించారు. పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో బాలత్రిపుర సుందరిదేవిగా అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అంబా భవాని ఆలయంలో అమ్మవారు లలితాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దాతల సహకారంతో ఆలయ నిర్వాహకుడు పొగాకు అనిల్‌కుమార్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ గుంత మౌనిక, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు భీమ చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడి వద్ద అమ్మవారు బాల త్రిపురసుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

మదనాపురం: మండల కేంద్రంతోపాటు దుప్పల్లి, కొత్తపల్లి తదితర గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను ప్రతిష్ఠించారు. మొదటి రోజు అమ్మవారిని బాలత్రిపుర సుందరిదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

అమరచింత: పట్టణంలోని కాళికామాత ఆలయంలో అమ్మవారిని బాలత్రిపుర సుందరిదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. విఘ్నేశ్వర భవానినగర్‌లో కొలువుదీరిన అమ్మవారు స్వర్ణకవచ సుందరిదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో క్యామ రాములు, మేర్వ రాజు, తాటికొండ రమేష్, మోది మనోహర్‌రాజు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: వనపర్తి జిల్లా కేంద్రంతోపాటు పెబ్బేరు మున్సిపాలిటీ, మండలంలోని గుమ్మడం, సూగూరు గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అమ్మవారిని బాలత్రిపుర సుందరిదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జయన్నశెట్టి, శ్రీదేవి, సితార వెంకటేశ్వర్లు, మాధవుడు, ఆంజనేయులు, వెంకటేష్ పాల్గొన్నారు.


ఆత్మకూర్ వాసవీమాత ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


పెబ్బేరు మండలం సూగూరులో..


వనపర్తి సాయినగర్ కాలనీ పార్కులో..


కొత్తకోట వాసవీమాత ఆలయంలో..


పాన్‌గల్‌లో..


నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న స్వర్ణకారులు


అమరచింత విఘ్నేశ్వర భవానినగర్‌లో..

కేఎల్ఐ డి-8 కాల్వలో పూడికతీత


పూడికతీత పనులను పరిశీలిస్తున్న సుబ్బయ్యయాదవ్

పాన్‌గల్: ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సూచన మేరకు కేఎల్ఐ డి-8 కాల్వలో పూడికతీత, జమ్ము తొలగింపు పనులను ముమ్మరం చేసినట్లు ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు సుబ్బయ్యయాదవ్ తెలిపారు. ఆదివారం డి-8 కాల్వ మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాల్వలో జమ్ము, పూడిక పేరుకపోవడంతో సాగునీరు చివరి ఆయకట్టుకు చేరడం లేదనే విషయాన్ని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. వెంటనే ఆయన స్పందించి కాల్వకు మరమ్మతు చేయిస్తున్నట్లు చెప్పారు. కాల్వ మరమ్మతుతో మండలంలోని మాధరావుపల్లి, శాగాపూర్ గ్రామాలతో పాటు కోడేర్ మండలం రేకులపల్లి, సింగాయిపల్లి, రాజాపూర్, రేపల్లివాడ, రేకులపల్లితండా, ఉప్పితండా , సింగాయిపల్లితండాలకు సాగునీరు సాఫీగా సరఫరా అయ్యే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో రైతులు రాముడు, వెంకటయ్య, రేకులపల్లి బాలయ్య, ఆడెం రాములు, తిరుపతయ్య, ముంత కృష్ణయ్య, లక్ష్మయ్య, పుట్టపాగ రమేష్, కృష్ణయ్య పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం

కొత్తకోట: అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని టీపీసీసీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.ప్రశాంత్, డీసీసీ ప్రధాన కార్యదర్శులు బోయేజ్, కృష్ణారెడ్డి అన్నారు. గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని రెండో వార్డులో ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ఇచ్చిన హామీలను విస్మరించిన బీఆర్‌ఎస్‌కు మళ్లీ ఓటు వేస్తే మోసపోతామన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, చంద్రశేఖర్‌రెడ్డి, ధన్వాడ బాలస్వామి, సురేందర్‌రెడ్డి, లక్ష్మయ్య, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ముజీబ్, తయ్యాబ్, అతిక్, ఇమ్రాన్, దిలీప్‌రెడ్డి, శ్యామ్, నవీన్ కుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.


కొత్తకోటలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జూపల్లికి టికెట్ కేటాయింపుపై హర్షం

పాన్‌గల్: కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను జూపల్లి కృష్ణారావుకు కేటాయించడంపై గోప్లాపూర్ సర్పంచ్ రాణి, నాయకులు పుల్లారావు, దశరథం హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు.

ఘనంగా అబ్దుల్‌కలాం జయంతి


పెబ్బేరులో రక్తదానం చేస్తున్న యువకులు


కొత్తకోట మండలం కనిమెట్టలో..

కొత్తకోట రూరల్: మాజీ రాష్ట్రపతి దివంగత ఏపీజే అబ్దుల్‌కలాం జయంతిని ఆదివారం మండలంలోని కనిమెట్టలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువకులు కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి కలాం అందించిన సేవలను స్మరించుకున్నారు. ప్రతి ఒక్కరూ అబ్దుల్‌కలాంను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నూర్జహాన్, రాఘవేంద్ర, పరుశరాం, శ్రీనివాస్‌రెడ్డి, సురేష్‌బాబు, రఘు, కరీం పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: మున్సిపాలిటీలోని కిష్టారెడ్డిపేట, మండలంలోని చెల్లిమిల్లలో ఏపీజే అబ్దుల్‌కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పెబ్బేరులో శివసాయి యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా, 30మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నియోజకవర్గ కన్వీనర్ వంగూరు ప్రమోద్‌కుమార్‌రెడ్డి, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

యువకుడిపై గ్రామస్తుల ఆగ్రహం

పెబ్బేరు రూరల్: వనపర్తి మండలం చిట్యాలలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వహణపై ఆదివారం గ్రామానికి చెందిన రమేష్ సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టు చేయడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యువకుడితో వాగ్వాదానికి దిగారు. విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు గ్రామానికి చేరుకుని ఆ యువకుడిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గ్రామ పెద్దలు, యువకులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. గ్రామస్తులకు పోలీసులు నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు.


వనపర్తిలో నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లోకి..

ఖిల్లాఘనపురం: మండలంలోని సల్కెలాపురం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం హైదరాబాద్‌లో వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, వార్డు సభ్యుడు నర్సింహులు, ఆంజనేయులు, దేవేందర్, సంపంగి రాములు, మంగనూరు ఆంజనేయులు ఉన్నారు.

గతుకుల రోడ్డుతో అవస్థలు



పాన్‌గల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, సింగిల్‌విండో, ఏఓ కార్యాలయాలకు వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. నిత్యం ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ రోడ్డుపై ప్రయాణిస్తున్నా మరమ్మతులను మాత్రం పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. ఈ రోడ్డు గుండా ప్రయాణించాలంటేనే భయంగా ఉందని, ఎప్పుడే ప్రమాదం చోటుచేసుకుంటుందో తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు వాహనాలను రోడ్డుపైనే నిలుపుతుండటంతో కార్యాలయాలకు వెళ్లేందుకు ఇబ్బందిగా మారిందని పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించి ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.

బెల్ట్‌షాపులు నిర్వహిస్తే చర్యలు


నాటవెళ్లిలో పట్టుబడిన మద్యంతో ఎస్ఐ మంజునాథ్‌రెడ్డి

కొత్తకోట రూరల్: గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్ఐ హరిప్రసాద్ హెచ్చరించారు. పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లిలో యాదగిరి కిరాణ దుకాణంలో మద్యం విక్రయిస్తున్నాడనే సమాచారం మేరకు ఆదివారం దాడులు నిర్వహించారు. దుకాణంలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకుని, యాదగిరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కొత్తకోట రూరల్: ఎన్నికల కోడ్ నిబంధనలు ఉల్లంఘించి గ్రామాల్లో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ మంజునాథ్‌రెడ్డి హెచ్చరించారు. మండలంలోని నాటవెళ్లిలో గుండ్రాతి కృష్ణయ్యగౌడ్ బెల్ట్‌షాపుపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ప్రతి ఒక్కరిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

పాన్‌గల్: మండలంలోని మాందాపూర్‌కు చెందిన చిన్నపాగ ఆశన్న కిరాణ షాపులో అక్రమంగా విక్రయిస్తున్న మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వేణు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా గ్రామంలో తనిఖీలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కిరాణ దుకాణంలో మద్యం విక్రయిస్తున్న ఆశన్నపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అందరి సంక్షేమానికి పెద్దపీట


జిల్లా కేంద్రంలో సంబరాలు నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


కొత్తకోటలో..

వనపర్తి: బీఆర్‌ఎస్ మేనిఫెస్టోలో అందరి సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ అన్నారు. మేనిఫెస్టో విడుదలపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా మేనిఫెస్టో రూపొందించి, అధికారంలోకి రాగానే అమలు చేసేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా కానుందన్నారు. అగ్రవర్ణాల్లోని పేదలకు గురుకులాలను ఏర్పాటు చేయటం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రమోద్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు రమేష్‌గౌడ్, రవి, రాము, కుమార్, నీలస్వామి పాల్గొన్నారు.

లక్ష ఓట్ల మెజారిటీ ఖాయం

అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గం నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి లక్ష ఓట్ల మెజారిటీతో గెలవడం ఖాయమని మండల అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. గత ఎన్నికల్లో ఖిల్లాఘనపురం మండలం నుంచి 12వేల ఓట్ల మెజారిటీ ఇచ్చినట్లు తెలిపారు. భూమయ్య, రాంచంద్రి, చిన్న ఆంజనేయులుగౌడ్, పెద్ద ఆంజనేయులుగౌడ్, బాల్‌రెడ్డి, బుచ్చిబాబుగౌడ్, వెంకటేష్ ఉన్నారు.

పెబ్బేరు రూరల్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త ప్రమోద్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని నాల్గో వార్డులో ఆదివారం వివిధ పార్టీలకు చెందిన 100మంది యువకులు, మహిళలు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రెస్వామి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఆలను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

కొత్తకోట/కొత్తకోట రూరల్: దేవరకద్ర ఎమ్మెల్యేగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని మూడోసారి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఎమ్మెల్యే ఆల పార్టీ బీఫాం అందుకున్న సందర్భంగా పట్టణంలోని చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఉద్యమకారుడు గాడీల ప్రశాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లో ఎమ్మెల్యే ఆలకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నాగేష్, జగన్మోహన్‌రెడ్డి, అయ్యన్న, కె.శ్రీనివాస్‌జీ, వెంకటేశ్వర్‌రెడ్డి, రాములుయాదవ్, మహేష్, వినోద్‌కుమార్, బాబా, నాగేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

వాహనాల తనిఖీ

ఆత్మకూర్: పట్టణంలోని గాంధీచౌక్, పరమేశ్వరస్వామి చెరువు వద్ద ఆదివారం ఎస్ఐ నరేందర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్, వాహన ధ్రువపత్రాలను పరిశీలించారు.